గెద్దా రంగారావు

హంతకులు - ఆగంతకులు

కురుమద్దాలి విజయలక్ష్మి

"ఈ పెళ్ళి నే చేసుకోను," చెప్పింది అరుణ.

"ఏం, ఏమొచ్చింది? కాలేజీలో ఎవడినన్నా ప్రేమించావా?" కోపంగా అన్నాడు చంద్రశేఖరం.

"అలా ఎవడినో ప్రేమించి ఉంటే, నా పెళ్ళి విషయంలో నిన్నింతగా బ్రతిమిలాడ పనిలేదు. పెళ్ళంటూ చేస్తే నాకు కాదు నా శవానికి చెయ్యాల్సివస్తుంది. నీకే కాదు పంతం వస్తే, నీకన్నా మొండిదాన్ని అని గుర్తుంచుకో అన్నయ్యా!"

చంద్రశేఖరం తాపీగా సిగరెట్ అంటించి, ఘాటుగా రెండు దమ్ములు లాగాడు.

"అయితే, ఆరు నూరైనా ఈ పెళ్ళి చేసుకోనంటావ్? అంతేనా?"

4

"అంతే" స్థిరంగా చెప్పింది అరుణ ముఖం పక్కకు తిప్పుకుని.

చంద్రశేఖరం కుర్చీలోంచి లేచి నుంచున్నాడు. కాలితో విసురుగా కుర్చీని అవతలికి తోశాడు.

"అరుణా! శ్రీపతివద్ద నేను ఐదువేలు తీసుకున్నాను. పెళ్ళయింతరువాత మరో ఇరవైవేలు ఇస్తానన్నాడు. శ్రీపతికి మాటిచ్చాను. ఈ పెళ్ళి జరిగి తీరాల్సిందే."

మరోమాట కాస్కారం లేకుండా చంద్రశేఖరం విసురుగా బైటకెళ్ళిపోయాడు.

అరుణ మంచాని కడ్డంగా పడి కళ్ళనీళ్ళు పెట్టుకుంది.

అరుణ, చంద్రశేఖరం ఒక తండ్రి పిల్లలుగాని ఒక తల్లి పిల్లలు కారు. అరుణకు, చంద్రశేఖరానికి పదేళ్ళ తేడా ఉంది.

పదేళ్ళక్రితం అరుణ తల్లి, తండ్రి ఆరునెలలు తేడాతో మరణించారు. చంద్రశేఖరం ఇంటికి సర్వాధికారి అయాడు. పెళ్ళాం సుగుణ నోట్లో నాలుక లేనిది. ఖర్మకాలి నోరు తెరిస్తే తన్నులు తప్పవు.

చంద్రశేఖరానికి లేని వ్యసనం లేదు. ఓ పార్టీలో లక్షాధికారి శ్రీపతితో పరిచయం అయింది. పీకదాకా తాగినా నిషా ఎక్కదు శ్రీపతికి. పీపాడు తాగినా అర చుక్క తడుపుకున్నట్లే ఉంటాడు చంద్రశేఖరం. తాగే విషయంలో ఒకరికొకరు తోడయ్యారు. ఆ తర్వాత ప్రాణ మిత్రులయారు. ఒకరింటికి ఒకరు రాకపోకల కూడా మొదలయ్యాయి.

అరుణను చూసిన శ్రీపతికి పెళ్ళిచేసుకుందాం అని బుద్ధి పుట్టింది. అరుణకి పంధొమ్మిదేళ్ళు, శ్రీపతికి నలభై దాటాయి. డబ్బుమదించి బలిసిన దున్నపోతులా నల్లగా

ఉంటాడు, అరుణ తెల్లగా ఉంటుంది.

వయసు దేముంది తాను మగాడు బలంగా ఉన్నాడు. డబ్బు మూలుగుతూంది. అరుణ పెళ్ళికి వప్పుకుంటుంది అనుకున్నాడు. ఓరోజు చంద్రశేఖరం ఎదురుగుండానే పెళ్ళి విషయం ఎత్తాడు.

"అన్నయ్యకు మీకు స్నేహం కలిసింది. తాగే ఆడదాన్ని చూచుకుని తాళి కట్టండి, ఇద్దరికీ నోరు తడుపుతుంటుంది," అని అరుణ తోకతొక్కిన తాచులా ఛర్రున లేచింది.

'అరుణని పెళ్ళాడి, బలవంతానా నాలుగు సీసాలు ఒకేసారి త్రాగించి, అనుభవించకపోతే నాపేరు శ్రీపతే కాదు,' అనుకున్నాడు శ్రీపతి.

'పెద్దవాడిని నేనుండగా పెద్దమనిషిని పట్టుకుని అంత మాటంటుందా తన చెల్లెలు! అరుణని, శ్రీపతికి కట్టబెట్టి తానూ లక్షాధికారి అయిపోవచ్చు,' అనుకున్నాడు చంద్రశేఖరం.

అరుణ ఇష్టాఇష్టాలతో నిమిత్తం లేకుండా పెళ్ళికి ముహూర్తం పెట్టేశాడు చంద్రశేఖరం.

పోట్లాడింది. ఏడ్చింది. ప్రాధేయపడింది. చివరికి మొండికత్తి ఎదురు తిరిగింది అరుణ.

"అరుణా!"

సుగుణ పిలుపుతో కళ్ళు తుడుచుకుని, వదినవైపు చూసింది అరుణ.

"ఏమిటొదినా?"

"ఏడుస్తున్నావా?"

"ఏంచేయను? అలాంటిదే చేస్తున్నాను. ముందు ముందు పనికొస్తుందని."

సుగుణ, అరుణ భుజంమీద చెయ్యివేసి ఆప్యాయంగా నిమిరి పక్కనే కూర్చుంది.

"ఏడిస్తే పనులుకావు అరుణా! ఏంచేయాలో ఆలోచిస్తే పనులవుతాయి."

"బాగా ఆలోచించాను. చక్కని ఉపాయం కూడా తోచింది."

"ఏమిటది?" ఆత్రుతగా అడిగింది సుగుణ.

"మన పెరట్లో నుయ్యి ఉంది. వర్షాకాలం నీళ్ళుకూడా నిండుగా ఉన్నాయి. ఈ శరీరం నాది కాదనుకుంటే వెళ్ళిపోతుంది. ఆ శ్రీపతి, అన్నయ్య మెళ్ళోనే తాళి కట్టేస్తాడు."

"అరుణా! చదువుకున్నావ్, ఆత్మహత్య చేసుకుంటాననని అనటానికి సిగ్గులేదూ? మీ అన్నయ్య నిన్నెందుకు చదివిస్తున్నారు? ఉద్యోగంచేసి డబ్బు సంపాదిస్తావనే ముందాలోచనతో. శ్రీపతి అడగకపోతే నీ పెళ్ళి మీ అన్నయ్య ఎప్పటికీ చేసేవారు కాదు. ఇప్పుడిహ ఈ పెళ్ళి భగవంతుడు కూడా ఆపలేడు. నేను ఎంతో ఆలోచించాను. ఎప్పటినుంచో నే పోగుచేసిన చిల్లర డబ్బులు నావద్ద మూడొందలున్నాయి. అదిస్తాను. తీసుకుని మీ అన్నయ్యకు కనిపించనంతదూరం వెళ్ళి నీ చదువుకు తగ్గ ఉద్యోగం సంపాదించుకుని బ్రతుకు. అంతకన్నా గత్యంతరం లేదు.

శ్రీపతి నీచాతి నీచుడు. ఓసారి మీ అన్నయ్యకోసం వచ్చాడు. నీవూ మీ అన్నయ్యా లేరు. నా వంటిమీద చేయి వేయబోయాడు. మండుతున్న కట్టెను పొయ్యి

లోంచి తీశాను. తోక ముడిచాడు. భగవంతుడంటూ ఉంటే నిన్ను చల్లగా కాపాడుతాడు."

సుగుణ చెప్పింది విని నిర్ఘాంతపోయింది అరుణ. అయిదో తరగతి కూడా పూర్తిచేయని వదిన ధైర్యంగా ఎంత ఆలోచించింది? చదువుకున్న తను పిరికిగా చావాలనుకుంది.

"నాకో దారి చూపించావు, వదినా! నీవు దేవతవు" అంది అరుణ ఆనందబాష్పాలు రాలుస్తూ.

2

మూడు వందలు, రెండు చీరలు, జాకెట్లు, ఓ టవలు, ఇంకా కావలసిన రెండు మూడు సామానులు సంచీలో పెట్టుకుని, ఓ అర్ధరాత్రి ఇంట్లోంచి బైటపడింది అరుణ. రైల్వేస్టేషనుకొచ్చి రైలు ఎక్కేసింది.

ఫ్రెండ్‌ని రైలెక్కించటానికి వచ్చిన శ్రీపతి రైలు కదిలినప్పుడు అరుణని చూచాడు. ఎల్లుండే తమ పెళ్ళి. అరుణ ఎక్కడికి వెళుతున్నది? ఇంట్లోంచి పారిపోవటం లేదు కదా? ఆ ఆలోచన రాగానే తనూ పరుగెత్తుతూ వచ్చి పక్క కంపార్ట్‌మెంట్‌లో ఎక్కాడు శ్రీపతి.

శ్రీపతి తన్ని చూడటం పరుగెత్తుతూవచ్చి రైలెక్కటమూ అరుణ చూచింది. ఒక్కక్షణం నిలువెల్ల వణికిపోయింది.

'భయపడితే పనులు కావు. ఉపాయంతో యెదురు నిలవాలి,' అనుకుంది. ఎక్కడిలేని ధైర్యం వచ్చింది.

మరో అరగంటకి పక్కస్టేషను వస్తుందని అక్కడ అయిదునిమిషాలుకన్నా బండి ఆగదని పక్కకూర్చున్న ముసలామెద్వారా తెలుసుకుంది.

అరగంట తర్వాత పక్క స్టేషనులో రైలు ఆగింది. పాసింజర్లు దిగేవైపు ప్లాట్ ఫామ్ ఎత్తుగా ఉంది. లైటు వెలుతురు బాగా ఉంది. రైలు ఆగిన రెండవవైపు కటిక చీకటిగా ఉంది. గూడ్సుబండి పక్క పట్టాలమీద నిలిచి ఉంది. రైలుకి అటుపక్కనుండి దిగాలంటే ప్లాట్ ఫామ్ లేనందున నేల చాలా కిందుగా ఉంది.

రైలు ఆగుతూనే అరుణ తను ఎటు దిగితే రక్షణో గ్రహించుకుంది. ప్లాట్ ఫామ్ వైపుగాక రెండవవైపు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా దిగింది.

"అటు దోవ లేదమ్మాయ్! ఇటు...దిగాల్సింది." రైల్లో కూర్చున్న ముసలమ్మ కేక వేసింది, అరుణ దిగటం చూసి.

"నాకు తెలుసు" అంది అరుణ రైలు దిగుతూ.

అరుణ రైలు దిగంగానే ఏమాత్రం ఆలోచించలేదు. అటువైపు చాలా చీకటిగా ఉంది. గూడ్సుబండి పెట్టెలు మాత్రం కనిపిస్తున్నాయి. ఓ గూడ్సు పెట్టెకింద దూరి, అటువైపుకి మెల్లిగా చేరి లేచి నిలబడింది.

అరుణ ఎక్కివచ్చిన రైలు కూత వేసి బైలుదేరి వెళ్ళి పోయింది.

శ్రీపతి రైలు ఆగంగానే తన పెట్టెలోకి ఎక్కాడా? తను కంపార్ట్ మెంటులో లేకపోవటం చూసి, తనూ స్టేషనులో దిగిపోలేదు కదా? అలా అయితే తన్ని తప్పక వెంబడిస్తాడు.

శ్రీపతి చేతిలో పడితే ఇహ భగవంతుడుకూడా రక్షించలేడు. పారిపోవాలి.

అరుణ ఆపై ఆలోచించలేదు, పరుగుతీసింది ముందుకు. స్టేషను దాటుతుండగా కాలికి ఎదురురాళ్ళ దెబ్బలు

తగిలాయి. ఓసారి విరిగిపోయిన రైలుబద్దీ అడ్డంగా ఉంటే తూలి ముందుకు పడింది. మళ్ళీ లేచి పరుగుతీసింది.

ఆ సమయంలో శ్రీపతి వెనుకనుంచి తన్ని తరుము తున్నట్లు తాను శాయశక్తులా పరుగుతీసినా శ్రీపతి కబంధ హస్తాలకు చిక్కినట్లు ఒకే ఆలోచన తప్ప, వేరు ఆలోచన రాలేదు అరుణకి.

"ఆగు."

చీకట్లో వెనుకనుండి భీకరంగా గర్జన వినపడింది అరుణకి.

అరుణ ప్రైప్రాణాలు పైనే పోయాయి. ఐనా పరుగు తీయటం మానలేదు.

రెండు బలమైన హస్తాలు అరుణని గట్టిగా పట్టు కున్నాయి.

"ఎక్కడికి ఇటువైపు పారిపోతున్నావు? ఇటయితే పట్టుపడనని ఉద్దేశ్యమా?"

గుటకలు మింగింది అరుణ.

"ప్రతివాళ్ళకు ఇదో పెద్ద తెగులు. టిక్కెట్టు కొనకుండా ప్రయాణం చేయడం అడ్డదారమ్మటి పారిపోవటం. మీ లాంటి వాళ్ళను పట్టుకోటానికే మమ్మల్ని నియమించారు. టిక్కెట్టు ఉందా? ఉంటే... కొంటే ఇటెందుకు జారుకుంటావ్? గేటులోంచే పోయేదానివి." వ్యంగంగా అంటూ ఓ చేత్తో అరుణ జెబ్బ గట్టిగా పుచ్చుకొని, మరో చేత్తో కోటు జేబులోంచి టార్చ్‌లైట్ తీసి, అరుణ ముఖాన ఫోకస్ వేశాడు, టికట్ కలెక్టర్.

'అమ్మయ్య! ఇతగాడు టికెట్ ఎగ్జామినర్, శ్రీపతి కాదు' అనుకుంది అరుణ.

"టి... టికట్ ఉందండి!" అంది అరుణ.

"టి.. టి.. టికట్ ఉంటే ఇదేం కర్మ?"

అందంగా, టీనేజ్ వయసులో ఉన్న అరుణని చూసి ఆశ్చర్యపోయాడు టి. సి.

"ఇదిగో టిక్కెట్టు." అరుణ సంచిలోంచి టిక్కెట్ తీసి చూపించింది.

టికట్ కలెక్టర్ చూచాడు. టిక్కెట్ మద్రాసు దాకా ప్రయాణం చేయటానికి ఉంది.

"ఇదేమిటి? పక్క స్టేషనులో కాని ఈ స్టేషనులో దిగావు?"

"ఖర్మ పట్టి." ఇందాక టికట్ కలెక్టర్ ఖర్మ అన్న మాట గుర్తుపెట్టుకుని "ఖర్మ" అన్న మాట నొక్కి పలుకుతూ అంది అరుణ.

"ఓ" బుజాలెగరేసాడు టికట్ కలెక్టర్ సంతకం పెట్టేశాడు టిక్కెట్ మీద.

అరుణ వెళ్ళబోయింది. "అమ్మాయ్!" అనటంతో ఆగింది. ఇదేం గోల అనుకుంటూ.

"చూడమ్మా! ఇటు పక్క చాటుగా టిక్కెట్ లేని ఆడవాళ్ళు కొందరు పారిపోతుంటారు. నీవూ ఆ బాపతే అనుకున్నాను. మద్రాసుదాకా టిక్కెట్ కొని ఇటు పరుగున వెళుతున్నావు. మరేమనుకోకు ఇంట్లోంచి పారిపోయి వస్తున్నావా?"

"స్టేషను గేటులోంచి అయితే ఊళ్ళోకి చుట్టు తిరిగి పోవాలి. మా అమ్మమ్మకు సీరియస్‌గా ఉందని టెలిగ్రాం వచ్చింది..."

"ఈ ఊళ్ళో దిగేట్లయితే మద్రాసుదాకా టిక్కెట్ ఎందుకు కొన్నావ్?"

పిడుగులాంటి ప్రశ్నతో అరుణ నోరు రక్కున మూత పడింది.

"వస్తా సార్! ఇది నా స్వవిషయం," మరోమాటకు ఆస్కారం ఇవ్వకుండా అరుణ చకచక ముందుకు సాగింది.

మిట్టపల్లాలు, పట్టాలు, గులకరాళ్ళు దాటి అరుణ తిన్నగా ఉన్న తారురోడ్డుమీద కాలు పెట్టింది. రోడ్డు వారగా నుంచుంది ఒక్క క్షణం ఆయాసం తీర్చుకుంటూ.

అరుణ ఆలోచనలు పరిపరివిధాల పోతున్నాయి.

'తన వూరికి దూరంగా మద్రాసులాంటి పట్టణం వెళ్ళి తిండి బట్టకు లోటులేని చిన్న ఉద్యోగం సంపాదించుకుని బ్రతుకుదామనుకుంది. మద్రాసులో తన స్నేహితురాలుంది. తన వూరినుంచి పెళ్ళయి వెళ్ళింది. మద్రాసులో తన ఇంటి అడ్రస్ ఇచ్చింది, ఎప్పుడయినా మద్రాస్ వస్తే రమ్మని... సమయానికి గుర్తువచ్చి ఆ అడ్రస్ తీసుకుని ముందుగా తను మద్రాస్‌కే టిక్కట్ కొంది. స్నేహితురాలు నీల చాల మంచిది. తనకొచ్చిన ఆపద సహృదయంతో అర్థం చేసుకుంటుంది. అవసరానికి తోడు ఉంటుంది. ఎవరిమీద పడి ఉండక్కరలేదు.'

3

"ఏయ్ పిల్లా ఎవరూ రాలేదా, చూస్తున్నావు, ఎంతకీ?"

అరుణ ఆలోచనలు చెదిరిపోయాయి. ఉలిక్కిపడి చూచింది. ఇద్దరు మొగవాళ్ళు ఎదురుగా నిల్చి ఉన్నారు. వాళ్ళకి తనతో పనేమిటో అర్థంకాలేదు.

"ఎవరు మీరు? ఏం కావాలి?" ధైర్యం తెచ్చుకుని అడిగింది.

"యహా. మేమేం మారువేషంలో ఉన్న ఎర్రటోపీలం కాదులేవే, రేటెంత?" అందులో ఒకడడిగాడు.

"ఏంటి మీరనేది?" అయోమయంగా అడిగింది అరుణ.

"ఏంటే, అర్థంకానట్లు ఫోజిసురుతున్నావ్, ఓ గంట కెంత? రాత్రంతా అయితే ఎంత?"

అరుణకి అర్థమయింది.

"నోరుమూసుకు పొండి. నే నెవరనుకుంటున్నారు?"

"ఒసేయ్! నువ్వు నోర్ మూసుకో. ఈ మూల కాపలా కాసే గుంటలు పాంసింజర్లకోసం కాపోతే దేముడి గుడి కెళ్ళటానికి నుంచుంటారటే! నీ బెట్టుసరికేంగాని, నీ రేటెంతో చెప్పు!"

"నేను మీరనుకుంటున్నటువంటి దాన్నికాదు. స్టేషను నుంచి నడిచొస్తూ ఆయాసంగా ఉంటే నుంచున్నాను."

అరుణ మాటలు వింటూనే ఇద్దరూ పెద్దపెట్టున నవ్వారు.

"ఒరేయ్, ఇది కొత్త పిట్టరోయ్! డబ్బు ఖర్చు కాకుండా పనయిపోద్దిరోయ్!"

"అవునురోయ్! పైగా పతివ్రత."

"అవునవును. ఏయ్ పిల్లా! నువ్వు సతీసావిత్రివా? సీతొమ్మవారివా? ఏదో ఒకటిగాని, ఆ సందులోకి పోదాం పా! ఇంద్రభవనంలాంటి గుడిసె కూడా వుంది."

వాళ్ళు రౌడీలు, పైగా బాగా తాగి ఉన్నారు. ఒకరు గాదు, ఇద్దరు మొగాళ్ళు. ఈ ఏరియా మంచిది కానట్లుంది, వీళ్ళకో, మరి వీళ్ళలాంటివారికో తను చిక్కితే! తన బ్రతుకు ముక్కలు చింపిన విస్తరవుతుంది.

తిరిగి చూడకుండా అరుణ ముందుకు పరుగుతీసింది.

ఇద్దరు రౌడీలు అరుణ వెంటబడ్డారు.

రోడ్డు కొత్తగా వేసిందేమో, రాళ్ళు గతుకులు లేవు. దూరదూరంగా విసిరేసినట్లు ట్యూబ్ లైట్స్ వెలుగుతున్నాయి. రోడ్డుమీద తారు బాగా ఆరలేదు. అరుణ స్లిప్పర్స్ వేసుకున్నా ఆ విషయం తెలుస్తూనే ఉంది.

అరుణ స్కూలులో, కాలేజీలో చాలా ఆటల పోటీల్లో పాల్గొనేది. స్కూలులో రెండుసార్లు, కాలేజీలో ఓసారి పరుగుపందాలలో గెలిచింది. రన్నింగ్ ఛాంపియన్.

రౌడీ లిద్దరూ బాగా తాగి ఉన్నారు. పరుగెత్తుతున్న అరుణని అందుకోలేకపోతున్నారు.

"దాన్ని పట్టకపోతే మనం మొగాళ్ళమే కాదురా!" పరుగెత్తుతూనే అన్నాడు ఒకడు.

"ఒరేయ్! నేను మొగాడినేరా! నాకు మీసాలు కూడా ఉన్నాయి. దాన్ని నే పట్టకపోతే... పట్టకపోతే... అహ... అహ..." రొప్పుతూ అన్నాడు రెండోవాడు.

ఊరు కొత్త. పక్కదారివెంట పరుగెత్తుదామన్నా అదే ప్రమాదానికి దారి తీస్తుందో అని... పైగా రోడ్డుమీద గనక అయితే ఎవరయినా సహాయానికి రావచ్చునని, అరుణ రోడ్డుమీదనే సంధించి వదలిన బాణంలా ముందుకు దూసుకుపోతున్నది. ట్యూబ్ లైట్ దాటి ముందుకు వెళ్ళింది.

రౌడీలు చాలా దగ్గరకు వచ్చేశారు.

"తనని భగవంతుడే రక్షించాలి" అనుకుంది అరుణ వెనక్కి తిరిగిచూడకుండ పరుగుపెడుతూనే.

తారుడబ్బాలో అడుగున మిగిలిన తారు రోడ్డుమీదనే కాస్త పల్లంగా ఉందని పోసి పోయినట్లున్నారు. దాని

మీద కాలేసి జర్రునజారి అంతదూరాన పడ్డాడు ఒకడు. మరొకడు తారుమీద కాళ్ళేసి ఆ కాలు పైకెత్తితే ఈ కాలు తీసుకుంటే ఆ కాలు అతుక్కుపోతూ, తారులో నాట్యం చేస్తున్నాడు.

క్వార్టర్స్‌లాంటి ఇళ్ళు వరసగా కనపడటం చూసి, అరుణ అటువైపు పరుగుతీసింది. పిట్టగోడ తక్కువగా ఉన్న ఓ గోడను దూకి ఓ క్వార్టర్‌లోకి వెళ్ళింది అరుణ. గుబురుగా ఉన్న పూలచెట్లమధ్య దాగొని, రౌడీలు కూడా గోడదూకి వస్తారేమోనని భయంతో, బిగుసుకుపోయి ముడుచుకుని కూర్చుంది.

రౌడీలు రాలేదు, పావుగంటయినా.

పరుగెత్తటంవల్ల వచ్చిన ఆయాసం, భయము తగ్గాయి అరుణకి. పూలపొదల మధ్యనుండి లేచినుంచుంది.

4

ఆ ఏరియాలో ఉన్న క్వార్టర్స్ అన్ని ఇంచుమించు ఒకే టైప్ వి. స్థలానికి ముందు డబ్బు కడితే వాయిదాల పద్ధతిపై ఇళ్ళు కట్టించి, డబ్బు ప్రతినెలా పుచ్చుకుంటారు. అలాంటివి.

ఆ ఇంటివాళ్ళ తలుపుతట్టి ఆ రాత్రికి ఆశ్రయం అడిగి ఉదయం రైలెక్కొచ్చు అనుకుంది అరుణ.

ఇంటిలోపల చిన్న లైట్ వెలుగుతూంది.కిటికీ తలుపులు కిందవి వేసివున్నాయి. పైనవి తీసివున్నాయి. తలుపుకి తాళంకప్ప వేలాడుతూంది.

అరుణ ఒక్కనిముషం ఏంచేయాలి, అన్నట్లు అక్కడే నుంచుండిపోయింది.

శరీరం అలసిపోయింది. నిద్ర ముంచుకువస్తున్నది. వీధి మెట్లవేపు కాకుండా ఇంటికి పక్కగా ఉన్న కాస్త

వెడల్పుగల మెట్లమీద చేతిలో సంచీ తలకింద పెట్టుకుని పడుకుంది. పడుకున్న రెండు నిమిషాలకే గేటుతీస్తున్న శబ్దం అయింది.

'రెండో ఆట సినిమాకో, మరి ఎక్కడికైనా వెళ్ళి వచ్చారో ఇంటివాళ్ళు వచ్చి ఉంటారు' అనుకుంది అరుణ.

లేచి వెళ్ళి తనెవరో, తనకొచ్చిన ఆపదేమిటో, ఈ రాత్రికి ఆశ్రయం ఇస్తే ఉదయమే వెళ్ళిపోతానని అరుణ చెప్పాలనుకుంది. కాని వచ్చింది మగవాళ్ళో, ఆడవాళ్ళో ఓ పక్కగా పడుకున్న అరుణకి కనపడలేదు. కోరి మళ్ళీ గోల తెచ్చుకోవటం అవుతుందేమో, అని ఆలోచిస్తుండ గానే ఇంటి తలుపులు తాళంతీసిన చప్పుడు, తలుపుతీసి లోపలికి వెళ్ళటం వినపడింది.

అరుణ పడుకున్న చోటునుండి కదలలేదు.

ఐదునిమిషాలు గడిచాయి.

"ధబ్. ధబ్" ఎవరో గోడదూకిన చప్పుడు.

అరుణ తల ఎత్తి చూచింది. గబుక్కున లేచికూర్చుని. ఇంటి వెనకవైపుగా గోడదూకి ఇరువురు వ్యక్తులు నుంచుని ఉండడం అరుణ కంటబడింది.

బాబోయ్! ఆ రౌడీలు మళ్ళీ వచ్చారు. నేఉన్నచోట చీకటిగా ఉన్నందువల్ల వారికి నేకనపడి ఉండను. అయినా ఇటువచ్చి వెతుకుతే కంటబడక మానను. అనుకుని కూర్చునే జరుగుతూ వాకిలివైపు వచ్చింది. ఏమాత్రం ఆలస్యం చేయకుండా తలుపువద్దకెళ్ళి తలుపుపై కొట్ట బోయింది. తలుపులు ఓరగా తెరిచి ఉన్నాయి. గబుక్కున లోపలకి దూరి తలుపులువేసి, అటూ ఇటూ గదంతా చూచింది అరుణ.

గదిలో ఎవరూ లేరు. పక్కగదిలోంచి కూనిరాగం వినపడుతున్నది. నీళ్ళు పడుతున్న శబ్దంకూడా వస్తున్నది. అంటే, లోపల ఉన్న మొగగాని, ఆడగాని స్నానం చేయటమో, మొహం కడుక్కోటమో చేస్తూ ఉండవచ్చు. అది బాత్‌రూం అయి ఉంటుంది.

బాత్‌రూమ్‌లోంచి వచ్చేవారికోసం ఎదురుచూస్తూ అరుణ నుంచుండిపోయింది. అక్కడినుంచే బైటప్రదేశం పక్క కిటికీలోంచి కనపడుతున్నది.

కిటికీలోంచి బైటకు చూచిన అరుణ ఉలిక్కిపడింది. నీడల్లా కదులుతూ ఇరువురు మనుషులు చెట్లచాటునుంచి ఇంటి ముందువైపు వస్తున్నారు.

తనిప్పుడు బాత్‌రూమ్ తలుపు తట్టి రౌడీలు తనవెంట పడ్డారని లోపలివారితో చెప్పితే 'ఏమిటీ వెధవన్యూసెన్స్. గెటవుట్' అంటే తన పని రెండు విధాల చెడుతుంది.

ఆ రౌడీలుకూడా ఇదే సందని "ఈ పిల్ల మా మనిషి. దీని మొగుడ్ని నేను, దీని అన్నను నేను, అని చెరోకడు బొంకి తనని లాక్కెళితే ఎవరేమీ చేయలేరు. అబద్ధాన్ని తొందరగా నమ్ముతారు. కాసేపు ఈ గదిలోనే దాక్కుంటే, తర్వాత సంగతి ఆలోచిద్దాం' అనుకుంది అరుణ.

గదంతా చూచింది. దాక్కోడానికి బుక్ షల్ఫ్ చాటునయితే బాగుంది. సరిగ్గా మనిషి పట్టేటంత చోటే ఉంది.

అరుణ ఏమాత్రం ఆలస్యం చేయకుండ బుక్ షల్ఫ్ చాటుకి వెళ్ళి నుంచుంది.

వరుసక్రమంగా అందంగా ఏటవాలుగా పెట్టిన షల్ఫ్

లోని బుక్స్ మధ్య ఖాళీ ఉంది, దానిలోంచి చూస్తుంటే గదంతా కనపడుతున్నది.

"అమ్మయ్య" అనుకుంది అరుణ.

బాత్ రూంలో నీళ్ళచప్పుడు ఆగిపోయింది.

బాత్ రూమ్ తలుపు తెరుచుకోవటం, మూసుకోటం వినపడింది అరుణకి.

వక్షోజాలను కప్పుతూ బ్రాసరీ, టర్కీటవల్ పెద్ద పెద్ద పూలది నడుంకి చుట్టుకుని, బాబ్డ్ హెయిర్ గల పాతికేళ్ళ సుందరి. ఇంకా కూనిరాగం తీస్తూనే గదిలోకి వచ్చి, ఫుల్ స్పీడ్ లో ఫాన్ పెట్టుకుంది. పౌడర్ అద్దుకుంటూ మంచంమీద కూర్చుంది.

"అమ్మయ్య, ఈ గదిలో ఉంది ఆడదే, ఆ రౌడీలు వెళ్ళిపోతే ఇక భయంలేదు," అనుకుంది అరుణ పుస్తకాల చాటునుండి ఆమెని చూస్తూ.

"టక్ టక్" అతి నెమ్మదిగా తలుపుపై చప్పుడయింది.

అటు అరుణ, ఇటు ఆమె ఉలిక్కిపడ్డారు.

ఆమె తలుపువైపు చూస్తూ ఉండిపోయింది.

"మేడమ్!" బైటనుండి ఎవరో తగ్గు స్వరంలో పిలిచాడు.

"ఎవరు?" అంది ఆమె మంచంమీదనుండి లేచి నుంచుని.

"జాన్ని. హోటల్ రంగ్ మహల్ ప్రొప్రయిటర్ పంపారు."

"ఓ. వన్ మినిట్. వస్తున్నా" ఆమె ఉత్సాహంగా అని, చకచక టవల్ విసిరి మంచంమీద పారేసి, నైట్ గౌన్ తొడుక్కుంది.

ట్యూబ్ లైట్ స్విచ్ నొక్కింది. గదంతా వెలుగు పరుచుకుంది. వెళ్ళి తలుపు తీసింది.

బైటనున్న ఇరువురు వ్యక్తులు ఆమెని తోసుకుంటూ లోపలికి వచ్చారు.

ఒకడు లోపలికి రాగానే తలుపు గడియవేశాడు.

మరొకడి చేతిలో పిస్టల్ ఉంది. అది సూటిగా ఆమె వైపు గురిపెట్టబడి ఉంది.

రౌడీలు తైలసంస్కారం లేని జుట్టుతో లుంగీలు కట్టుకుని ఉన్నారు. ఈ వచ్చినవారు సూటూ బూటూ, చేతులకు గ్లవుస్ తో హుందాగా సినిమా విలన్స్‌లా ఉన్నారు. ఈ వచ్చినవాళ్ళు నా వెంటపడ్డ రౌడీలుకాదు, అనుకుంది అరుణ పుస్తకాల చాటునుండి వారిని చూచి.

"ఏమిటీ దౌర్జన్యం?" అంది ఆమె కోపంగా.

"అవసరం అలాటిది. పిచ్చిపిచ్చివేషాలు వేయక చేతులెత్తి నుంచో" కఠినంగా అన్నాడు ఓ ఎర్రగళ్ళ బుష్‌కోటువాలా.

"ఎవరు మీరు, ఎందుకొచ్చారు? నా ఇంట్లో మీ అధికారం ఏమిటి?"

"రాజాకుమార్, జగదీష్‌చంద్ర, దినకర్ బాబు, వీళ్ళ రహస్యాలు తెలుసుకుని అమాయకురాలిలాగా క్లబ్ డాన్సర్‌లాగా నటిస్తున్నావు కదూ? నువ్వెవ్వరివో, నీవు చేసే పనేమిటో తెలిసిపోయింది. ఇది నీ ఇల్లుకాదు, నీ స్థావరం. ఇంకా చెప్పమంటావా?"

ఆమె వాళ్ళమాటలు వింటూనే నిర్ఘాంతపోయింది.

"మే మెవరమని అడిగావు కదూ? వీడు గంగరాజు' నా పేరు మంగపతి. మే మొచ్చినపనా? పైవాళ్ళ ఆజ్ఞ అమలు జరపటానికి. అదేమిటంటే...?"

మంగపతి ఆమె ఛాతీకి గురిచూచి రెండుసార్లు పిస్టల్ పేల్చాడు. వెంటనే "ఇదీ మేమెచ్చిన పని" అన్నాడు తిరిగి.

సైలెన్సర్ అమర్చిన పిస్టల్ కావటంవల్ల శబ్దం రాలేదు.

ఆమె 'ధబ్'మంటూ నేలమీద పడిపోయింది, కీచుమని అరుస్తూ.

గంగరాజు, మంగరాజు గర్వంగా నవ్వుతూ గదిలో నుండి బైటకు వెళ్ళారు.

ధన్‌మని తలుపులు వేయటం, తర్వాత తాళం వేసిన శబ్దం, "తాళంలాగి చూడరా," అనటం వినపడింది అరుణకి.

5

అరుణ గజగజ వణికిపోతూ అక్కడే నిలబడిపోయింది.

తను కళ్ళార ఏమి చూచింది? హత్య!

తనేపరిస్థితులలో చిక్కుకుంది? హత్యచేయబడిన గదిలో బందీ అయి, అరుణకి బ్రెయిన్ పనిచేయటం లేదు. కొయ్యబొమ్మలా చాలాసేపు అలానే ఉండిపోయింది.

"ఊ...ఊ... అబ్బ... ఊ...ఊ..."

మూలుగు వింటూనే అరుణలో చైతన్యం కలిగింది.

ఒక్కంగలో పుస్తకాల షెల్ఫ్ చాటునుండి బైటకు వచ్చింది. గోడవారగా నడుస్తూ వెళ్ళి స్విచ్ నొక్కింది.

ట్యూబ్‌లైట్ దేదీప్యమానంగా వెలిగింది.

అరుణ, ఆమెని చూచింది.

ఆమె తల తిప్పి, అరుణని చూచింది.

ఆమె ఛాతీకి చెయ్యి నొక్కిపట్టి లేవటానికి విశ్వ ప్రయత్నంచేస్తూ బాధగా మూలుగుతున్నది కాస్త అరుణని చూచి నిర్ఘాంతపోయింది. ఆ స్థితిలో కూడా తీవ్ర ఆలో

చనతో ఆమె నోసలు ముడిపడ్డాయి.

జాలిగా, భయంగా ఆమెవైపు చూస్తూ తనేమీ నేరస్తురాలిని కాదన్నట్లు తల అడ్డంగా తిప్పింది అరుణ.

"దగ్గరకు రా" అన్నట్లు ఆమె తల ఊపింది.

అరుణ, ఆమె పక్కకెళ్ళి కూర్చుంది.

"నా పేరు అరుణ. మా అన్నయ్య నా కిష్టంలేని పెళ్ళి కుదిర్చితే ఇంట్లోంచి పారిపోయి వచ్చాను. రైలు దిగంగానే నా వెనుక తాగుపోతు రౌడీలు పడ్డారు. వారిని తప్పించుకొని మీ ఇంటి పెరట్లో దాక్కున్నాను. మీరు తలుపేయటం మరచిపోయి బాత్ రూమ్ కెళ్ళారు. నేను గదిలోకి వచ్చాను. కిటికీలోంచి పెరట్లో మనుషులు కనపడ్డారు. ఆ రౌడీలు మళ్ళీ వచ్చారనుకుని, బాత్ రూమ్‌లో ఉన్నవారు ఏదో ఒకటి చెప్పి పంపుతారని పుస్తకాల రాక్ చాటున దాక్కున్నాను. ఆ వచ్చింది నన్నెంటాడిన రౌడీలు కాదు. ఎవరో నాకు తెలియదు. మిమ్మల్ని కాలుస్తారనుకోలేదు. భగవంతుడి సాక్షిగా నిజం చెప్పాను. నన్ను నమ్మండి. మీకేం హెల్ప్ చేయమంటారో చెప్పండి," గబగబ అంది అరుణ.

గదిలో చిన్న నగిషీలు చెక్కిన రోజ్ ఉడ్ రౌండ్ బల్లమీద ఫోన్ ఉంది. ఆమె ఫోన్‌వైపు చెయ్యిచాచి "అదిలా అందించు," అంది అతి నెమ్మదిగా.

అరుణ ఫోన్ తీసుకొచ్చి ఆమెముందు ఉంచింది.

ఆమె అరమూతల కళ్ళతో లేని ఓపిక తెచ్చుకుని డయల్ చేసింది. వెంటనే గ్రహించుకుంది, ఫోన్ కి బైట కనక్షన్ తీసేయబడినట్లు నిరాశగా ఒక్కసారి కళ్ళు మూసుకుంది. గుండెకి చెయ్యి నొక్కిపట్టుకుంది ఇంకా గట్టిగా.

"నీ పేరేమిటి?" అంది ఆమె కళ్ళు తెరిచి.

"అరుణ."

"అరుణా! నా పేరు జూలిమా, పోలీసు శాఖ అంటే అతి నిగూఢమైన ఇంటలిజంస్ శాఖలో సి. ఐ. డీని కొన్ని హత్యకేసులు పట్టుకోటానికి నన్ను నియమించారు. హంతకు లంతా పేరుపొందిన పెద్దలు. వారి ఆచూకీ తెలుసుకుని ఆ రికార్డ్ అంతా మినీ టేప్ రికార్డర్ అండ్ కమేరాలో పదిలపరిచాను. దానిని నీవు భద్రంగా నే చెప్పినవారికి అందచేయాలి."

"అలాగే తప్పకుండా చేస్తాను. భగవంతుడిమీద ఆన. ఏ పోలీసు ఇన్‌స్పెక్టర్‌కి అందించను," అరుణ, జూలిమా చెయ్యి పుచ్చుకుని అంది.

జూలిమా గుండెకి గుండు తగిలినట్లయితే వెంటనే మరణించేది. గుండెకి కాస్త కిందుగా దెబ్బ తగలటంవల్ల చావుబతుకుల స్థితిలో ఉంది. వెంటనే డాక్టర్ సహాయం ఉన్నట్లయితే బ్రతికేదేమో? గాయంనుండి రక్తస్రావం అంతకంతకు అధికం కావటంతో ఓ పక్క ప్రాణాలు పిండేస్తున్న బాధ, మరో ప్రక్క కర్తవ్యం, కక్ష జూలిమాకి కొనఊపిరి ఉండేటట్లు చేశాయి.

అరుణ పరీక్షగా జూలిమానే చూస్తూ, "చెప్పండి. నన్నేం చేయమంటారో?" అంది.

"అరుణా! నా బాధ ఏమిటో తెలుసా? పోలీసు ఇన్‌స్పెక్టరుకే హత్యానేరాలతో సంబంధం ఉంది. నువ్వు సమాచారం చేర్చవల్సిన చోటు పోలీసుస్టేషన్‌కి కాదు. మా హెడ్ ఆఫీస్‌కి, హైదరాబాద్ వెళ్ళు ఇదీ అడ్రస్" అంటూ జూలిమా వివరంగా అడ్రస్ చెప్పింది. ఏం

చేయాలో కూడా చెప్పి, ఎంత జాగ్రత్తగా మెలగ వలసింది వివరించింది.

ఓ పక్క చెయ్యి నొక్కిపట్టినా గాయంనుండి రక్తం కారిపోతుంటే, కళ్ళు మూతలుపడుతుంటే బలవంతానా తెరుస్తూ, అతినెమ్మదిగా ఆగి ఆగి చెప్పింది జూలిమా.

"నన్నెవరూ పసికట్టలేదనే నా అశ్రద్ధే నా చావుకి కారణం అయింది. అరుణా! నే నింకెంతసేపో బ్రతకను. నా కళ్ళు చీకట్లు కమ్ముతున్నాయి. నే చెప్పింది ఒక్కటీ మర్చిపోకు. కాస్త దాహంగా ఉంది. మంచినీళ్ళందుకో."

అరుణ బాత్‌రూమ్‌లోకి వెళ్ళి, గ్లాసునిండా మంచినీళ్లు పట్టుకొచ్చింది.

"మంచినీళ్ళు తెచ్చాను. తాగుతారా? కాస్త తల ఎత్తండి," అంది అరుణ.

జూలిమా తల ఎత్తలేదు.

"నే తాగించుతాను, తాగండి" అంటూ అరుణ, జూలిమా తల ఎత్తింది ఓ చేత్తో. వెంటనే తల వదిలేసింది. మరో చేతిలో ఉన్న గ్లాసు కిందపడిపోయింది.

జూలిమా అంతిమ కోర్కె దాహం తీర్చుకోకుండానే పైలోకానికి వెళ్ళిపోయింది.

దుఃఖం వచ్చింది అరుణకి. మోకాళ్ళలో తలదూర్చి ఏడుస్తూ కూర్చుంది కాసేపు. తర్వాత లేచి కళ్ళు తుడుచుకుంది.

అరుణ, జూలిమాని చూడలేకపోయింది.

లేచివెళ్ళి అంతకుక్రితం జూలిమా కట్టుకుని పక్కపై విసిరేసిన టర్కీటవల్‌ని తెచ్చి, జూలిమామీద కప్పింది. తదుపరి కార్యక్రమానికి పూనుకుంది.

జూలిమా చనిపోతూ చెప్పిన ప్రకారం బుక్ షెల్ఫ్‌లో ఉన్న "యాద్" హిందీ నవల తీసుకుంది. పైకి ఆ నవల లావుపాటి పుస్తకంగా ఉంది. కాని పుస్తకం తెరిస్తే పుస్తకరూపంలో నాలుగువైపులా కాగితం ఉండి, కాగితాలమధ్య అరలా ఖాళీ ఉంది. ఆ ఖాళీలో సిగరెట్ పెట్టె సైజు కెమేరా, ఓ టేప్ రికార్డర్ భద్రపరచి వున్నాయి. దానిని చూచి ఆశ్చర్యపోయింది.

అరుణ దానిని చేతిలోకి తీసుకుంది. నిండు అగ్గిపెట్టె బరువుమాత్రమే ఉంది అది.

సంచీలో పెడితే సంచీ పోవచ్చు, కాబట్టి ఎక్కడ దాయాలి?

అరుణ బట్టల స్టాండ్ వైపు నడిచింది. జూలిమా చీరలు, రకరకాల డ్రస్‌లు స్టాండ్ మీద ఉన్నాయి. పల్చని చీరలో నాలుగు మూరల పీలిక చింపింది. అమూల్యమైన ఆ చిన్న కెమేరా, అండ్ టేప్ రికార్డ్‌ని మూటలా కట్టింది. దానిని నడుంకిందగా, పొత్తికడుపుకి మొలతాడుగా కట్టుకుంది. ఆతర్వాత లంగా, చీర యధావిధిగా కట్టుకుంటే పొత్తికడుపేం ఎత్తుగా లేదు. మామూలుగానే ఉంది. అమ్మయ్య అనుకుంది.

"జూలిమా! నువ్వు చెప్పినట్లు చేస్తాను. ఆపై దైవమే భారం," అంటూ వాకిలివైపు నడిచింది, తన సంచీతో.

జూలిమా హత్యచేసి వెళ్ళినవాళ్ళు వాకిలి తలుపు బైట తాళం వేశారు. ఆ మాట గుర్తురాంగానే శరీరమంతా ముచ్చెమటలుపోశాయి అరుణకి.

హత్యచేయబడిన ప్రదేశంలో, హతురాలివద్ద తానుంది. ఈ ఇంటికెవరూ రాకపోతే అరిచి గీపెట్టినా లాభంలేదు. శవంప్రక్క తను ఒంటరిగా ఉండి త్వరలో తానూ ఓ

శవంగా మారిపోతుంది. కాక ఎవరయినా తన్ని చూస్తే ఈ హత్యానేరం తన నెత్తిమీదనే పడుతుంది. ఏం చేయాలి?

అరుణ బాత్‌రూమ్‌లోకెళ్ళి చూచింది. బైటకు దారి లేదు. ఎటాచ్‌డ్ లెట్రిన్ మటుకు ఉంది. అటునుండి దారి లేదు చిన్న వెంటిలేటర్ తప్ప. మళ్ళీ ముందు గదిలోకి వచ్చింది. బుక్‌షెల్ఫ పక్కనే ఇంకో గది తలుపు కనిపించింది.

తలుపుకి అడ్డంగా ఉన్న కర్టెన్ తొలగించి, ఆ గది లోపలికి వెళ్ళింది. అది కిచెన్, అని గ్రహించింది అరుణ.

కిచన్‌లో చిన్న స్టవ్, కప్పుసాసర్లు, నెస్‌కేవ్ సీసా, పాలపిండి డబ్బా, టీ కెటిల్ తప్ప ఏమీ లేవు. కిచెన్ పక్కగది తలుపులు తెరిచింది. అది స్టోర్‌రూమ్. ఆ రూమ్ నుంచి పెరట్లోకి వెళ్ళటానికి తలుపు ఉంది. అది లోపల గడియవేసి ఉంది.

నాలుగంగల్లో వెళ్ళి గడియతీసింది అరుణ.

స్టోర్‌రూమ్ తలుపులు బార్లా తెరుచుకున్నాయి.

అరుణ గదిలోంచి బైటకువచ్చి తలుపులువేసి బైటివేపు గొళ్ళెం బిగించింది.

అప్పుడు తెల్లవారుతూ ఉంది. గంట నాలుగున్నర.

ఏ అడ్డంకూ లేకుండా అరుణ రోడ్డెక్కింది.

6

"ఆ... ఇక్కడే ఆపు" అంది అరుణ.

రిక్షా అబ్బి రిక్షా ఆపాడు.

అరుణ రిక్షా దిగి, రిక్షాకి డబ్బులిచ్చింది.

రిక్షా అబ్బి వెళ్ళిపోయాడు. రోడ్డువారగా రిక్షాదిగిన

అరుణ ఎదురుగా ఉన్న పెద్ద రెండంతస్తుల డాబాని పరీక్షగా చూస్తూ నుంచుంది.

గోప్పీ కలర్‌లో ఉన్న మేడయొక్క తలుపులు, కిటికీలు, అందంగా అమర్చిన డిజైన్‌గల ఇనపమెష్, అవన్నీ వివిధ కలర్స్‌తో ఉండి చూడగానే ఆకర్షిస్తూ ఉంది.

మేడచుట్టూ ఆకర్షణీయంగా పూలతోట ఉంది.

వాకిట్లో గూర్ఖా కాపలా ఉన్నాడు.

కారు సరాసరి లోపలి కెళ్ళటానికి పెద్దగేటు, ఎర్ర మట్టితో రాస్తా మేడదాకా ఉంది.

ఇదే, ఇదే, జూలిమా చెప్పిన గుర్తులు సరిగా సరి పోయ్యాయి అనుకుని, అరుణ మేడదగ్గర వచ్చింది.

"ఎవరు కావాలి?" గూర్ఖా అడిగాడు, అరుణని ఎగాదిగా చూస్తూ.

"జూలిమా పంపించింది. నాథ్‌గారిని కలుసుకోవాలి. ముఖ్యమైన పని ఉంది."

"జూలిమా ఎవరు? నాథ్‌గారిని కలుసుకోటం ఏమిటి? ముఖ్యమైన పనేమిటి?" గూర్ఖా అడిగాడు.

జూలిమా చెప్పింది మరణించేముందు. వాకిట్లో గూర్ఖా అడ్డం తగులుతాడు యక్షప్రశ్నలు వేస్తాడు. అది వాడి డ్యూటీ. నువ్వు మొండిగా అక్కడినుంచి కదలకు. పని అవుతుంది.

జూలిమా చెప్పినట్లే గూర్ఖా అరుణని యక్ష ప్రశ్నలు వేస్తున్నాడు. అన్నింటికి తగినట్లుగా జవాబు చెపుతున్నది అరుణ ఏమాత్రం విసుక్కోకుండా.

"నీ సంగతి మా అయ్యాగారితో చెప్పొస్తాను. ఇక్కడే ఉండు," అని గూర్ఖా లోపలికి వెళ్ళాడు.

గూర్ఖా లోపలికెళ్ళి వచ్చిందాకా అరుణ అలా నిలబడే ఉంది.

“అయ్యగారు రమ్మంటున్నారు వెళ్ళండి,” లోపలికి వెళ్ళొచ్చిన గూర్ఖా వినయంగా అన్నాడు.

అరుణ తనలోతాను నవ్వుకుని, చేతిలో సంచీ ఊగించుకుంటూ ఉషారుగా గేటుదాటి లోపలికి నడిచింది.

పోలీస్ డిపార్ట్‌మెంట్‌కి తానెంతో అనుకోకుండా సహాయం చేస్తున్నది. వాళ్ళ దయ ఉంటే తప్పక తనకో ఉద్యోగం ఇప్పించగలరు. లేనిపోని చిక్కుల్లో ఇరుక్కుంటానేమో అని పిరికి దద్దమ్మలా తను పారిపోటం దేశద్రోహం అవుతుంది. తన కళ్ళముందు హత్య జరిగింది. ఆమె ఇంటల్‌జంస్ శాఖలో వ్యక్తి. తను తప్పకుండా జరిగింది తు. చ. తప్పక వారికి చెప్పాలి. వారే చూసుకుంటారు తదుపరి కార్యక్రమం, అనుకుంటూ అరుణ మేడ వద్ద కొచ్చి, మొదటి మెట్టుమీద కాలు పెట్టింది.

లావుగా పొట్టిగా ఉన్నతను అరుణకి ఎదురొచ్చాడు.

“అయ్యగారు పైనున్నారు వెళ్ళండమ్మా?” అన్నాడు లిఫ్ట్‌వైపు చేయిచాచి చూపించి.

అరుణ లిఫ్ట్ ఎక్కింది.

“ఒక్కంతస్తుకే లిఫ్ట్ దేనికో!” అనుకుంది.

లిఫ్ట్ ఆగంగానే తలుపు తెరిచిన తను చెప్పాడు. “ఈ నడవాలో బారుగా వెళ్ళండి. అయిదో నెంబర్ రూమ్‌లో అయ్యగారు ఉంటారు. కలుసుకుని మాట్లాడండి.”

అతను చెప్పినట్లుగానే అరుణ అయిదవ నెంబరు రూమ్ తలుపు నెట్టి లోపలికి నడిచింది.

అది ఎయిర్‌కండిషన్డ్ రూమ్.

అరుణని చూస్తూనే కుర్చీలో కూర్చున్నతను కుర్చీలోంచి చటుక్కున లేచి నుంచున్నాడు.

అతని చేతిలో రివాల్వర్ ఉంది.

అతన్ని చూసిన అరుణ నిర్ఘాంతపోయింది.

"శ్రీపతీ!"

"అవును నేను శ్రీపతినే, కాదు కాదు నీ పతిని రా... రా..." అన్నాడతను కుటిలంగా నవ్వుతూ.

"అరుణా! తిరిగి తిరిగి నా గూటికే వచ్చావు. గుడ్. మంచిపిల్ల ఎప్పుడూ దారితప్పదు. అన్నట్లు ఎలావచ్చావ్, జూలిమా పేరు నీకెలా తెలిసింది?" అన్నాడు శ్రీపతి కొద్దిగా ఆశ్చర్యంతో.

అరుణ మాట్లాడలేదు. శ్రీపతివైపు కళ్ళార్పకుండ చూస్తూ నుంచుంది.

'ఇంటలిజంన్స్ శాఖ ... పోలీస్ డిపార్ట్మెంట్ ... శ్రీపతి... జూలిమా... దీనిలో ఎక్కడో మోసం వుంది. శ్రీపతి ఎలాంటివాడో, తనెందుకొచ్చిందో చెప్పకూడదు. తనవద్ద వస్తువు బైటపెట్టకూడదు. పులినోట్లో కొచ్చి పడింది తను. ప్రస్తుతానికి ధైర్యము, తెలివి తనకి శ్రీరామ రక్ష. వాటినే ఉపయోగించాలి,' అరుణ ఆలోచిస్తున్నది.

"ఏం మాట్లాడవేం?" శ్రీపతి గద్దించాడు యీసారి.

అరుణ పెదవి విప్పలేదు.

"అరుణా! ఇప్పుడు నువ్వు నా ఆధీనంలో ఉన్నావు. నా ఆజ్ఞ లేనిదే ఒక్క అంగుళం కూడా ఇక్కడనుంచి కదలలేవు. కాబోయే భార్యవు. మర్యాదగా అడుగుతున్నాను. జూలిమా ఎలా తెలుసు? ఇక్కడికెలా వచ్చావ్? నిజం చెప్పావా, నా వద్ద సర్వసౌఖ్యాలూ అనుభవిస్తావు. కాదన్నా, నిజం చెప్పకపోయినా, నేను

గాకి కబురుచేసి నిజం గ్రహించగలను," అన్నాడు

గా భార్యవు. ఎంత గొప్పగా చెపుతున్నావ్, నీ
కావటంతో నా ఇష్టాఅయిష్టాల ప్రసక్తి లేదా?"
కోపం నిగ్రహించుకుంటూ అంది.
అన్న నావద్ద అయిదువేలు ముందుగా డబ్బు
మన్నాడు, ఆనాడే నువ్వు నా భార్యవి అయావు.
ఉంచు. ముందు నే అడిగిన ప్రశ్నలకు జవాబు
నా వద్ద ఎలాటి వారున్నారో తెలుసా? ఏడం
మనిషిని పట్టుకపిండితే శరీరంలో చుక్క రక్తం
డా మొత్తం బైటకు నవరంధ్రాలనుండీ రప్పించ
వారికి నిన్నప్పగించను. ఎందుకో తెలుసా? నా
బోయే భార్యవి కనక."
హుఁ!... భార్య... నన్ను మించిన అందగత్తెలు
వరూ నీ కక్కనిపించ లేదా?"
'ఊర్వశిని చూచాను. రంభను చూచాను. వాళ్ళ
మ్మల్లాంటివారిని చూచాను. ఒక్కొక్కరి రూపు
క్కక్కరిని ఆకర్షిస్తుంది. అదే ప్రేమ. నీవు నాకు
చ్చావ్, ప్రేమించాను. ఇంత డబ్బు సంపాదించాను.
కోసం? నాకు భార్యబిడ్డలు ఉంటే ఎంత బాగుంటుంది?
ముకే ఇన్నాళ్లికి పెళ్లాడాలని ఓ నిర్ణయానికి వచ్చాను."
'అఘోరించావ్,' అనుకుంది అరుణ.
"ఎలావచ్చావ్ అరుణా ఇక్కడికి?" శ్రీపతి మాట
ర్చేసి లాలనగా అడిగాడు. అరుణ క్షణం ఆలోచించి
ర్ణయానికొచ్చింది.
"ఆ రోజు నిన్ను తప్పించుకోవాలని పక్క స్టేషనులో
గాయాను. గూడ్సు పెట్టెలకింద దూరి అటువైపు పరుగు

తీశాను. అంతా చీకటి. దారి తెలియదు. ఇద్దరు తాగి ఉన్న రౌడీలు నా వెంటపడ్డారు. పరుగెత్తి, పరుగెత్తి జూలిమా ఇంటి కాంపౌండ్‌లో దాక్కున్నాను," అని అరుణ జరిగింది వివరంగా చెప్పింది. జూలిమా తనకిచ్చిన వస్తువుల విషయం మాత్రం చెప్పలేదు.

"హైదరాబాద్‌లో మా అన్నయ్య నాథ్ ఉన్నాడు. ఎడ్రస్ ఇస్తాను వెళ్ళు నా పేరు చెప్పు. నీకేదయినా ఉద్యోగం ఇప్పిస్తాడు. సాయంచేస్తాడని చెప్పింది. నా పెళ్ళి శ్రీపతితో జరగనుంది అందుకే పారిపోయి వచ్చాను ఇంట్లోంచి... అని ఎప్పుడయితే చెప్పానో జూలిమా ఆలోచించి, మీ పేరు నాథ్‌గా, తన అన్నగా చెప్పి, నన్నిక్కడికి పంపింది. పిచ్చిదాన్ని నమ్మి మోసపోయాను," అంది అరుణ కళ్ళకు నీళ్ళు తెచ్చుకుంటూ.

అరుణ చెప్పింది విని "జూలిమా ఎలా అయినా అమోఘమయిన తెలివితేటలు గలది. చక్కని పథకం వేసి నిన్ను నా వద్దకు పంపింది," శ్రీపతి, జూలిమాని మెచ్చుకున్నాడు.

టక, టక టేబుల్ మీద ఉన్న నాలుగు బెల్లులు నొక్కాడు. మరో నిమిషంలో పహిల్వాన్‌లాంటి వాళ్ళు నలుగురు రూమ్‌లో ప్రవేశించారు.

"జూలిమాని ప్రత్యర్థులు చంపేశారు. తొందరగా బైలుదేరి వెళ్ళండి. తను చాలా విషయాలు సేకరించినట్లు, వాళ్ళ జుట్టు మన గుప్పెటలో ఉందని, కాని మన విషయం కూడా బైటపడిందేమో అని అనుమానంగా ఉందని, వచ్చి మాట్లాడుతానని కబురుచేసింది. ఇంతలో అంతా అయిపోయింది. ఈ రాత్రికే వెళ్ళి జూలిమా శవాన్ని మాయంచేయండి. మన గురించి ఒక్క అక్షరం కూడా బైట

రాదు. వీలయితే ఇంట్లో అన్ని వస్తువులమీద పెట్రోలు
ి, అగ్గిపుల్ల గీసి రండి. ఎవరికీ అనుమానం రారాదు
పై. జాగ్రత్త!'' శ్రీపతి అన్నాడు.
''అలాగే సార్:'' అన్నారు వాళ్ళు, బయటికి వెళుతూ.

''నిన్న నీవు చెప్పిందంతా నిజమేనా?'' అన్నాడు
ితి, గది తాళంతీసి లోపలికొస్తూ.
గదిలో కాలుపెడుతూనే ఈ ప్రశ్నెందుకడిగాడో
ంకాలేదు అరుణకి.
'శ్రీపతికి అంతా తెలిసిపోయిందేమో? తన పాత్రి
ంపువద్ద భద్రపరచిన వస్తువు గురించి తెలిసిందా? ఓ వేళ
ిమన్నా తీశావా? అని అడిగితే నాకేం తెలుసు ఆ
ర్యచేసినవాళ్ళే తీసికెళ్ళి ఉంటారు అని బుకాయిస్తే
.'
''నా ముఖానేమయినా కోతులాడుతున్నాయా? అడిగిం
నికి జవాబివ్వకుండా అలా చూస్తావ్!'' శ్రీపతి కోపం
ిగహించుకుంటూ అన్నాడు.
''ఏమిటీ మీరనేది? నా కర్థంకావటం లేదు.''
''నిన్న నీవు చెప్పింది నిజమేనా అంటున్నాను.''
''అంతా నిజమే చెప్పాను.''
శ్రీపతి ఏమీ మాట్లాడలేదు. ఆలోచిస్తూ అటూ ఇటూ
ులు కట్టుకుని పచార్లు చేస్తూ, మధ్యమధ్య పరీక్షగా
ుణని చూస్తున్నాడు.
''అంతా నే నిజం చెప్పలేదేమో అనే అనుమానం
కెందుకొచ్చింది,'' అరుణ ఆగలేక అడిగేసింది.
శ్రీపతి పచార్లు ఆపుచేసి, అరుణవైపు తీవ్రంగా

"ఎవరో పోలీసులకి ఫోన్ చేసి చెప్పారు, జూలిమాని ఫలాని ఇంట్లో హత్యచేశారు. వెళ్ళి చూడండి శవం దొరుకుతుంది, అని. మావాళ్ళు వెళ్ళేటప్పటికి అంతా అయిపోయింది. వేలిముద్రల నిపుణులు, పోలీసు డాక్టరు, వారి పరిశోధన పూర్తయి, జూలిమా శవాన్ని ఆ చోటు నుండి తరలించి, పోలీసుకాపలా పెట్టారు ఆ ఇంటికి. ఇప్పుడేం చేయాలో అర్థంకావటం లేదు."

"నేనేమీ పోలీసులకు ఫోన్ చేయలేదు. అలా చేసే దాన్నే అయితే ఇక్కడికి వచ్చేదాన్నే కాదు. మళ్ళీ మీ చేతికి చిక్కేదాన్ని కాదు."

"మరి పోలీసులకి ఎవరీ విషయం ఫోన్ చేశారు? ఎందుకు చేశారు?"

"ఆ... నాకొకటి తోస్తున్నది. జూలిమాని హత్య చేసినవాళ్ళే పోలీసులకి ఫోన్ చేశారేమో. పోలీసులకు తెలిస్తే మీకేం నష్టం?"

"చాలా ఉంది. కాని వాళ్ళకేమీ తెలియలేదు."

"ఆ విషయం మీరెలా చెప్పగలరు?"

"సింపుల్. ఓ బుల్లి కానిస్టేబుల్ ఆరునెలల క్రితం నాకు స్నేహమయాడు. వాడు డబ్బుకి గడ్డితింటాడు. నేనేదయినా అడిగితే వాడి చలవవల్ల వెంటనే వివరం చెప్పటం, జాగ్రత్తపడటం జరుగుతున్నది. ఆ వెంకటరాజుకి కాస్త గడ్డిపెట్టాను. అంతా చెప్పాడు."

'కానిస్టేబుల్ పేరు వెంకటరాజు' గుర్తు పెట్టుకుంది అరుణ.

"ఏం చెప్పాడేమిటి? అయినా వాడు చెప్పింది నిజమని రుజూ ఏమిటి?"

2

"నాకు తెలియదు అరుణా! తాగినవాడు, గడ్డితిన్న ాడు నిజం చెపుతారు. జూలిమా నాకోసం కొన్ని ుఖ్యవిషయాలు ఫోటోలు సేకరించింది. అవి పోలీసులకు ిక్కలేదు. చిక్కితే నాపని ఎప్పుడో అవుట్ అయేది. వి నా ప్రత్యర్థుల చేతిలోకి వెళ్ళాయి. అనగా జూలిమాని ాత్యచేసిన వాళ్ళచేతుల్లో పడ్డాయి. వాళ్ళు పోలీసులకు ాన్ని అందజేయరు. ఎందుకంటే నాతోబాటు వాళ్ళు రుక్కుంటారు కాబట్టి... అదీగాక నా అసలు ఊరుపేరు ాళ్ళు తెలుసుకోటం అసాధ్యం. నా గురించికన్నా నీ రించే ఇప్పుడు నాకు దిగులెక్కువయింది."

"ఎందుకు?"

"పోలీసుల ఎంక్వయిరీలో బైటపడ్డ విషయాలు. జూలి ాని హత్యచేసిన గదిలో వేలిముద్రలు దొరికాయి. కాలి ాదం గుర్తులు దొరికాయి. గాజు గ్లాసుమీద, పంపుమీద ేలిముద్రలు దొరికాయి. జూలిమాగాక మరో ఆడది దిలో ఉందని నిర్ధారణకి వచ్చారు. వీధితలుపు తాళంవేసి ండటం, దానిమీద ఏ వేలిముద్ర దొరక్కపోవటం. వరో వీధిలోంచిగాక దొడ్డిదోవన వెళ్ళారని... ఇలా న్నో విషయాలు బైటకి వచ్చాయిట. కాని పోలీసులకి లా తోక అర్థంకాక తలలు బద్దలు కొట్టుకుంటున్నారుట. అరుణా! జూలిమా హత్యజరిగినచోట అప్పుడు నీ క్కడే ఉన్నావని పోలీసులకి చెపితే ముందు నిన్ను ట్టుకుపోయి హత్యానేరం నీమీద మోపి కేసుపెడతారు. ాని, నేనలాంటి పనిచేయను. ఎందుకో తెలుసా నీమీద ాకున్న ప్రేమ."

శ్రీపతి బాగా తాగి వచ్చినట్టున్నాడు. ఆగకుండా ాట్లాడేస్తున్నాడు.

"మిమ్మల్ని చూస్తుంటే జాలేస్తున్నది."

"ఎందుకు?"

"పోలీసులకు నా గురించి చెపితే, నాపై హత్యానేరం మోపి జైల్లో పడేస్తారని పాపం మీకు నాపై జాలి. చ్చొ... చ్చొ... ప్రేమించారు. పెళ్ళాడాలనుకుంటున్నారు. నేను మిమ్మల్ని ప్రేమించలేదు. పెళ్ళాడాలని ఉవ్విళ్ళూరటం లేదు. నన్ను పోలీసులకి పట్టివ్వండి. మనిద్దరినీ వేరుచేయటం వాళ్ళకీ ఇష్టంలేకపోతే నాతో పాటు మిమ్మల్ని చక్కగా జైల్లో పెడతారు. ఇంచక్కా కూర్చుని ఇద్దరం అచ్చం గిల్లాయిలాడుకుందాం. సరదాగా ఉంటుంది," అరుణ వ్యంగ్యంగా అంది.

"స్టుపిడ్. నిన్నందలం ఎక్కిద్దామనుకుంటే అగాధంలో దూకుతానని కూర్చుంటావా? పైగా నీకు తోడు నేను రావాలా? ఇహ మాటలతో ప్రయోజనం లేదు. శ్రీపతి అంటే ఏమిటో చేతలతో చూపిస్తాను. నీ ఇష్టాఅయిష్టాలతో నాకు పని లేదు. మూడురోజుల్లో నీ మెడలో మూడుముళ్ళు బిగించి నా భార్యని చేసుకుని, ఓ స్వీట్ నైట్ నీతో గడపకపోతే నా పేరు శ్రీపతే కాదు" అని శ్రీపతి చరచర గదిలోంచి బైటకు వెళ్ళిపోయాడు. గది తలుపులు మూసి, బైట తాళం వేశాడు.

అరుణ శిలాప్రతిమలా నుంచుండిపోయింది.

8

రాత్రి ఎనిమిదిన్నరయింది.

ఆ రోజంతా ఆలోచించి ఓ నిశ్చయానికొచ్చింది అరుణ.

అరుణకోసం భోజనం తెచ్చాడు, రోజూ భోజనం తెచ్చే బోడిగుండు బోండాంగాడు.

అరుణ భోంచేసిందాకా అరుణ గదిలోనే ఉంది, ఆ తర్వాత ఖాళీ ప్లేట్లు తీసుకుని వెళ్ళిపోతాడు. వెళుతూ వెళుతూ గదిబైట తాళంవేసి వెళతాడు.

అరుణ ఉన్న గది ఎయిర్ కండిషన్డ్. బాత్ రూమ్, లెట్రిన్ ఎటాచ్డ్ ఆ గదిలోనే ఉన్నాయి.

"భోంచేయండి," ప్లేటు, డిష్‌లు బుల్లి రౌండ్ టేబుల్ మీద సర్దుతూ అన్నాడు బోడిగుండు బోండాంగాడు.

"చేతులు కాళ్ళు కడుక్కొస్తాను," అని అరుణ బాత్ రూంలోకి వెళ్ళి తలుపేసుకుంది. జాకెట్ కున్న పిన్నునూడి తీసి పాదంపక్కగా గీసుకుంది. పాదంపక్క రక్తం చిమ్మింది. తర్వాత పంపు ఫుల్ గా వదిలింది. దడదడ చప్పుడుచేస్తూ నీళ్ళు కారటం మొదలుపెట్టింది పంపు.

చేత్తో, కాలుపట్టుకుని అరుణ గదిలోంచి కుంటుతూ బైటకు వచ్చింది.

"అమ్మ... అబ్బ... బాత్ రూంలో ఏదో వుంది. కాలిమీద కుట్టింది. భగభగ మండిపోతున్నది. బాబోయ్ నెప్పి! అబ్బా ప్రాణంపోతుంది," బాత్ రూమ్ బైట చతికిలబడి కాలుచేత్తో నిమురుకుంటూ యమబాధ పడుతున్నట్లు అంది అరుణ.

"ఏదీ, ఎక్కడ... ఎక్కడ" కంగారుగా బోడిగుండు బోండాంగాడు అరుణవద్దకొచ్చాడు.

అరుణ కాలు చూపించింది. గీసుకున్న చోట ఎర్రగా కంది రక్తం వచ్చి వుంది. "బాత్ రూమ్‌లో ఏదో వుంది. అది కుట్టింది. కాలు పీక్కుపోతున్నది. మండిపోతున్నది. ముందు అదేమిటో చూడు. పామో, తేలో, మండ్రగబ్బో" అంది అరుణ.

బోడిగుండు బోండాంగాడు బాత్‌రూమ్‌లో దూరి జాగ్రత్తగా మూలమూలలా చూడటం మొదలుపెట్టాడు, పాము, తేలు, మండ్రగబ్బలాంటి విషపుజంతువు కనపడు తుందేమో అని.

బాత్‌రూమ్ తలుపు లోపలినుంచి వేసేదికాదు. బైట నుండి వేసేదే. అరుణ అవకాశాన్ని సద్వినియోగం చేసు కుంది. ఠక్కున లేచి, స్పీడ్‌గా బాత్‌రూమ్ తలుపు వేసి, బైట బోల్ట్ బిగించింది. ఇక వాడు అరచి గీపెట్టినా బయటికి వినిపించదు.

తన గది తలుపు ఓరగా తెరిచి అటూ ఇటూ చూచింది. బైట ఎవరూలేరు. చేతి సంచీ తీసుకుని గది బైటకు వచ్చి, తలుపుకు వున్న తాళం వేసి, తాళంచెవి సంచీలో వేసుకుని, జాగ్రత్తగా నలువైపులా చూస్తూ మేడ వెనకభాగం వైపు చేరింది అరుణ.

ఈ మేడకి మెట్లెటు వున్నాయో తెలియదు. మెట్లు వుపయోగించేటట్లయితే ఒక్కంతస్తుకే లిఫ్ట్ ఎందుకు పెడతారు? కాబట్టి కిందకు వెళ్ళడానికి మార్గం లిఫ్ట్ ఒక్కటే. లిఫ్ట్‌వద్ద మనిషి ఉంటాడు. వాడిని మోసం చేయటం కష్టం. పైగా పైనొకడు ముందొకడు. ఇద్ద రున్నారు. మేడమీదనుంచి దూకితే కాళ్ళిరుగుతాయి అనుకుంది అరుణ.

పిట్టగోడమీదనుండి వంగి కిందకు చూచింది. చీకటిగా ఉన్నా ప్రదేశం కనపడుతూనే ఉంది మసకగా. పూల కుండీలు, అందంగా కత్తిరించబడిన పూలపొదలు, గుబురుగా ఉన్న లాన్, నిశ్శబ్దంగా ఉంది. అక్కడ ఒక్క దీపం కూడా వెలగటంలేదు.

అరుణ సంచీలోంచి తన రెండు చీరలు తీసింది. రెండు లు కలిపి గట్టిగా ముడి వేసింది. చీరని డాబా పిట్టగోడ ్క ఇనప కడ్డీకి కట్టింది. డాబామీదనుండి కిందకు జార చింది. చీరను పట్టుకుని మొండిధైర్యంతో మెల్లిగా రుతూ డాబాకింద కొచ్చేసింది.

అరుణ కాళ్ళకు క్రింద నేల తగిలింది.

చీరను అలానే వదిలేసి కుండీలమధ్యనుండి పొదల క్కనుండి వంగుని నడుస్తూ, పరిసరాలు గమనించింది. కిలివైపు లైట్స్ ఉన్నాయి. మేడకి ఎటుపక్కా లైట్సు గటంలేదు.

వాకిట్లోంచి పోవాలంటే గూర్ఖా కాపలా వున్నాడు. ండిచేతిలో తుపాకి, బొడ్లో కత్తి ఉన్నాయి. పోనీ దదూకి పోదామంటే గోడలు ఏడడుగుల ఎత్తులో న్నాయి. వాకిలినుంచి తప్ప మరో దారిలేదు.

అరుణ అధైర్యపడలేదు. కుండీలలో ఉన్న క్రోటన్స్ మొక్కలను పీకి అవతల పడేసింది. గోడదగ్గరకు కుండీలు తెచ్చి కుండీమీద కుండీ మూడు కుండీలు పేర్చింది. ఆ కుండీలమీద కెక్కి గోడ అందుకుంది. గోడనిండా గాజు పెంకులు గుచ్చారు. ఓ గాజుపెంకు అరుణ చేతిని ముద్దు పెట్టుకుంది.

మేడమీద లైట్స్ ఒక్కసారి వెలిగాయి. మనుషులు అటూ ఇటూ పరుగెత్తున్న చప్పుడు. పెద్దగా మాటలు వినిపించాయి.

అరుణ చటుక్కున కుండీలమీదనుండి క్రిందకు దూకింది. ఓ పొదలో దూరింది.

“అది ఎంతోదూరం పారిపోయి ఉండదు. అందరూ వెళ్ళి వెతకండి. ముందు ఇంటి చుట్టూతా అంగుళం కూడా

వదలకుండా వెతకండి. తర్వాత నాల్గు వీధులకు పదండి,"
అది శ్రీపతి గొంతు గట్టిగా వినిపించింది.

'లాభంలేదు. తనుపడ్డ శ్రమంతా బూడిదలో పోసిన పన్నీరయింది. నుంచుంటే వాళ్ళు గమనిస్తారు. ఇటుపక్క లైటులేదేమో టార్చ్‌లైట్స్ వేసుకుని వెతుకుతున్నారు. ఏంచేయాలి?'

అరుణ కూర్చుని జరుగుతూ ఓ పక్కకి వచ్చింది. వరసగా మూడుకార్లు ఆగి ఉన్నాయి.

"తను ఈ మొక్కలమధ్య ఉంటే పట్టుబడటం ఖాయం. పరుగెత్తినా లాభంలేదు. చివరి ఆశ ఒక్కటే, కారు డిక్కీలో దాక్కోటం. తను అదృష్టవంతురాలయితే వాళ్ళు గమనించకపోవచ్చు."

కారు డిక్కీకి తాళం వేసిలేదు. అరుణ డిక్కీలో దూరి తలుపేసుకుంది. కాస్త మాత్రం డిక్కీ తలుపు ఎత్తి బైట ఏంజరుగుతుందా అని చూస్తున్నది.

అరుణ కుండీలు పేర్చినచోట చూశారు వాళ్లు. శ్రీపతిని పిల్చారు. కుండీల మీదెక్కి అరుణ గోడదూకి ఉంటుంది అని అభిప్రాయపడ్డారు.

"సైకిళ్ళమీద, స్కూటర్‌మీద, కార్లమీద వెళ్ళి వెతకండి. అరుణ ఎక్కడున్నాసరే వెంటనే లాక్కురావాలి, లేకపోతే మనందరి ప్రాణాలకి ముప్పు. పరుగెత్తండి."

శ్రీపతి కంచుకంఠం పెద్దగా, కంగారుగా వినిపించి నవ్వుకుంది అరుణ.

అరుణ ఏ కారు డిక్కీలో దూరిందో అదే కారులో శ్రీపతి ఎక్కాడు. స్టీరింగ్ ముందు కూర్చుని శరవేగంగా ముందుకి పోనిచ్చాడు.

గూర్ఖా గేటు తెరిచాడు.

అరుణ, శ్రీపతి ఎక్కిన కారు రోడ్డెక్కింది.

9

గాలికోసం అరుణ డిక్కీ మూత కాస్త పైకెత్తి పట్టుకుంది. డిక్కీలో వదిగి కూర్చోటం ఓ చేత్తో మూత ఎత్తిపట్టుకోటం అరుణకి ప్రాణం పోతున్నట్లుగా ఉంది. మెడ, నడుము, చేతులు నెప్పి పుడుతున్నాయి.

శ్రీపతి కారుని చాలా వీధులు తిప్పాడు. బాగా చీకటి దాక్కోటానికి వీలున్న గొందులులాంటి చోట కారు ఆపి నడిచి చూసొచ్చాడు.

అరుణకి డిక్కీలోంచి బైటపడటానికి మాత్రం వీలు చిక్కలేదు.

శ్రీపతికి విసుగుపుట్టిందాకా ఆ చుట్టుపట్ల అన్ని వీధులు గాలించి, చివరికి రైలుస్టేషనువేపు బైలుదేరాడు.

స్టేషనుకెళ్ళే దోవలో ఏదో యాక్సిడెంట్ జరిగింది. ఓ టూరిస్ట్ బస్, ఫుల్‌లోడ్‌తో వున్న లారీ గుద్దుకున్నాయి. బస్‌లో వారికి దెబ్బలు తగిలాయి. లారీడ్రైవర్ అక్కడికక్కడే మరణించాడు.

కార్లు, స్కూటర్లు చాలా ఆగిపొయ్యాయి. అందరూ దిగి యాక్సిడెంట్ అయినచోట చూస్తున్నారు. శ్రీపతి కారు ఆపుజేసి కారు దిగకుండానే ఎవరినో అడిగాడు "ఏం జరిగింది?" అని.

"ఎవరో ఓ ఇరవైఏళ్ళ అమ్మాయి రోడ్డుకడ్డంగా పరుగెత్తిందిట. లారీ, ఎదురుగా వచ్చే బస్సు ఆ పిల్లను తప్పించటానికి ఒకేవైపు తిప్పి పోనిచ్చారు. రెండూ అమిత స్పీడ్‌గా వస్తున్నాయేమో, గుద్దుకున్నాయి.

అబ్బబ్బ! ఆ దృశ్యం చూడలేము,'' అని చెప్పి అతను వెళ్ళి పోయాడు.

'ఇరవైఏళ్ళ అమ్మాయి రోడ్డుకడ్డంగా పరుగెత్తింది. యాక్సిడెంట్' శ్రీపతికి ఆ రెండే వినపడుతున్నాయి. చటుక్కున కారుదిగి ముందుకు నడిచాడు.

అరుణ డిక్కీ కొద్దిగా ఎత్తి చూచింది. చీకటిగా ఉన్నది. అటూ ఇటూ కార్లు ఆగివున్నాయి. మనుషుల జాడా లేదు. శ్రీపతి కారుదిగి అక్కడ చూడటానికి వెళ్ళాడు. ఇదే సమయం.

అరుణ డిక్కీ మూత పూర్తిగా ఎత్తి లోపలినుంచి బైటపడింది అటూ ఇటూ చూచింది. చాలా కార్లు ఆగి ఉన్నాయి.

పోలీసు లొచ్చారు. యాక్సిడెంట్ అయినచోట మనుషులు గుమిగూడటం అటూ ఇటూ సందులేకుండా కార్లు ఆగి ఉండటం చూచి మనుషులని లాఠీకర్రలతో అదమాయించి తరిమేశారు.

అందరూ వెనక్కురావటం మొదలుపెట్టారు. శ్రీపతి రావటం కూడా చూసింది అరుణ. చటుక్కున తనొచ్చిన కారు ఆ పక్కకారూ దాటి ఓ బుల్లి కారుదగ్గర ఆగింది. డోర్‌లాగి చూచింది. డోర్ తెరుచుకుంది. ఏమాత్రం ఆలశ్యం చేయకుండ కారులో ఎక్కింది. వెనక సీటుకింద ముడుచుకు పడుకుంది.

ఆ కారు ఎవరిదోకాని, డోర్ తెరిచి స్టీరింగ్ ముందు మనిషి కూర్చోటం కారుని భాక్‌కి పోనివ్వటం గ్రహించింది, సీటుకింద ఉన్న అరుణ.

పావుగంట ప్రయాణంచేసి, ఆ కారు ఓ చిన్న అందమైన

ముందు ఆగింది. కారు నడుపుతున్నది స్త్రీ. ఆమె
దిగింది.

రు కాంపౌండ్‌లో ఆగటం చూచి, ఇంట్లోంచి
ఎ బైటకు వచ్చాడు. అతను, ఆమె భర్త మురారి.

హలోయ్, బిందూ! వచ్చేశావా? అర్జంట్‌గా నాకు
కావాలి. రజనీకాంత్ వాళ్ళు ఊరికి వెళతారుట.
ని స్టేషన్‌దాకా డ్రాప్ చేసి వస్తాను'' అన్నాడు
రి.

ఓ. కె'' అంది బిందు.

'మమ్మీ, మమ్మీ, మేంకూడా డాడీతో స్టేషనుదాకా
ళ్తాము,'' అన్నారు బిందు పిల్లలు.

బిందు అభ్యంతరం చెప్పలేదు.

మురారి కారు వెనుక డోర్ తెరిచాడు. సీటుకింద
చి అరుణ కాళ్ళు కనపడ్డాయి. వెంటనే మనిషి
ారం కూడా కనపడింది.

''బిందూ! ఎవరో చూడు సీటుకింద దాగొన్నారు.
ను, ఎవరది?'' మురారి అరిచాడు.

అరుణ ధైర్యం తెచ్చుకుని సీటుకిందనుండి పైకివచ్చి
రు దిగింది. ఆశ్చర్యపోయి చూస్తున్న బిందు, మురారికి
కులు జోడించింది.

''సిస్టర్! మీరెవరో తెలియదు. నేను ఆపదలో ఉండి
డీల బారినుండి తప్పించుకు పారిపోతూ మీ కారు
్ర దాక్కొన్నాను. యాక్సిడెంట్ జరిగినచోట నేను
కారెక్కాను. దయచేసి నన్ను పోనీయండి. నేను
ంగను కాదు,'' అంది అరుణ.

బిందు, మురారి ముఖముఖాలు చూసుకున్నారు.

"నీ ముఖం చూస్తూనే తెలుస్తున్నది, నీవు దొంగవు కావని. రాత్రిపూట ఎక్కడికి వెళతావు! మా ఇంట్లో ఈ రాత్రికి ఉండు. ఉదయమే ఎక్కడికెళ్ళాలో చెప్పి పంపుతాను," బిందు, అరుణ భుజంమీద చెయ్యివేసి అంది.

వీళ్ళెవరో పెద్దింటివాళ్ళు. మంచి మర్యాదగల వాళ్ళలా ఉన్నారు. మళ్ళీ తను ఆపదలో ఇరుక్కునే గీత ఉంటే ఈ ఇంట్లోనే జరగవచ్చు, బైటకు వెళ్ళినా జరగొచ్చు. వీధికన్న ఇల్లు పదిలం అనుకుంది అరుణ. "అలాగే ఈ రాత్రికి ఆశ్రయం ఇవ్వండి చాలు. ఉదయమే వెళ్ళిపోతాను," అంది.

"అలాగే" అంది బిందు. మురారివైపు తిరిగి "తమ్ముడున్నాడా?" అని అడిగింది.

"ఆ... నిన్న మొన్న నిద్రలేదుగా పడుకున్నాడు. లేపకు," అన్నాడు మురారి.

మురారి, పిల్లలు కారులో వెళ్ళిపోయారు. బిందు, అరుణతో ఇంట్లోకి వచ్చింది.

బిందు, అరుణకి చక్రకేళీపండు, యాపిల్ ముక్కలు, రెండు క్రీం బిసికెట్స్ పెట్టి, హార్లిక్స్ కలిపిచ్చింది.

అరుణ ప్రాణం తేరుకుంది. బిందు మంచి మనిషని గుర్తించింది.

బిందు పక్కమీద వాలుతూ అడిగింది అరుణ కొచ్చిన ఆపద ఏమిటో.

"తన కిష్టం లేకపోయినా ముసలాడికిచ్చి తన్ని కట్ట బెడుతుంటే ఇంట్లోంచి పారిపోయి రావటం, మారుటి అన్న బుద్ధి, వదిన సహాయం, తను రౌడీల చేతిలో పడటం,

ృంచుకు రావటం" ఓ కథలా చెప్పింది అరుణ, జూలిమా
ఃయం తప్ప.

"ఏం చేయాలని నీ ఉద్దేశ్యం?"

"బి. ఏ. ఫష్టియర్ పూర్తయింది. మద్రాసులో నా స్నేహితురాలుంది. దానివద్దకెళ్ళి ఏదయినా జాబ్ చూసుంటాను."

"పోనీ ఓ పని చెయ్యి. అక్కడికెళితేమాత్రం నీకు ాబ్ దొరుకుతుందనే నమ్మకం ఏముంది? మా ఇంట్లో నే ండు. నే చూసి పెడతాను నీకేదయినా తగిన జాబ్."

"అమ్మయ్యో, ఈ ఊళ్ళోనా? చచ్చినా నే చేయను" ంది అరుణ.

బిందు మరేమీ అడగలేదు. అంతటితో ఆ ప్రసక్తి ఎపేసింది.

10

అరుణ బిందు ఇంటికొచ్చి మూడు రోజులయింది. బిందుకి జ్వరం రావటంతో బిందు కోరికపై అరుణ మద్రాస్ ప్రయాణం మానుకుంది.

"లంచాలు తినని, నమ్మకమైన పోలీస్ ఇన్స్పెక్టర్ ఎవరయినా మీకు తెలుసా? అతను మంచివాడయికూడా ఉండాలి." అడిగింది అరుణ, బిందుని.

బిందు ఫామిలీ అంతా మంచివారు, సహృదయులు అని గ్రహించింది అరుణ.

తనవద్ద ఉన్న వస్తువు పోలీస్ ఇన్స్పెక్టర్కి అందిస్తే శ్రీపతిలాంటి నీచుల ఆట కడుతుంది. జూలిమా హత్య విషయంలో జరిగింది అంతా చెప్పేయాలి. నిజం వారే తెలుసుకుంటారు. బిందులాంటివారి అండ వుంటే తనకే ఆపద రాదు.

నా కిందుకొచ్చిన గోల అనుపంటే తనే నేరస్తురాలు అవుతుంది. కాబట్టి వెంటనే తను పోలీస్ ఇన్‌స్పెక్టర్‌ని కలుసుకోవాలి, ఇదీ అరుణ నిర్ణయం.

"ఉన్నారు. ఇన్‌స్పెక్టర్‌తో ఏం పని?" బిందు ఆశ్చర్యంగా అడిగింది.

"ఓ ముఖ్యమైన వస్తువ, మరో అతి నిగూఢమైన రహాశ్యము వారితో చెప్పాలి."

"నామీద నమ్మకం ఉందా?"

"మీరా! మీరు నాకు ఆప్తులు, అక్కలాంటివారు."

బిందు తృప్తిగా లేచి పక్క గదిలోకి వెళ్ళింది. రెండు నిమిషాలలో తన తమ్ముడితో వచ్చింది.

"అరుణా! వీడు నా తమ్ముడు విజయ్. పోలీస్ ఇన్‌స్పెక్టర్. వారంరోజులు రెస్ట్‌కోసం శెలవు పెట్టాడు. నువ్వు చెప్పేది పూర్తి నిజం, మంచి అయితే నీకే ఆపదా రాకుండా చూస్తాడు."

"నిజమా?" ఆశ్చర్యంగా తన కళ్ళను తనే నమ్మలేక పోయింది. తను మూడు రోజులుగా ఉంటున్నది పోలీసుల ఇంట్లో అని తెలియగానే అరుణకు అంతులేని సంతోషం కలిగింది.

ఇన్‌స్పెక్టర్ విజయ్‌తో జరిగిందంతా పూసగుచ్చినట్లు చెప్పింది అరుణ. శ్రీపతి రెండు ఇళ్ళ అడ్రస్ చెప్పి' జూలిమా హాత్య, అక్కడ వేలిముద్రలు తనవే అయి ఉంటాయని చెపుతూ, అంతవరకూ దాచిన మినీ కెమేరా, రికార్డర్ విజయ్ చేతిలో పెట్టింది అరుణ.

"జూలిమా కేసు అర్థంగాక మేము తలబద్దలు కొట్టుకుంటున్నాము. ఇప్పుడు మంచు విడిపోయినట్లు కేసు విడిపోతుంది," అంటూ విజయ్, అరుణ వేలిముద్రలు

తీసుకుని క్రైమ్ బ్రాంచ్‌కు వెళ్ళిపొయ్యాడు.

"నిజం నిర్భయంగా చెప్పావ్, నీకే ఆపదా రాదు. మంచే జరుగుతుంది," అంది బిందు, ఆప్యాయంగా అరుణ తల నిమురుతూ.

సాయంత్రానికి ఇంట్లో అడుగుపెట్టాడు విజయ్.

"అరుణా! నీ వెన్నో ఆపదల్లో చిక్కుకున్నావ్! అయినా నిజం నిప్పులాంటిది. అంతా బైటపడింది. ద్రోహులంతా చిక్కారు. నీ విచ్చిన కెమేరా అండ్ టేప్ రికార్డ్ వల్ల, ఎన్నో విషయాలు తెలిశాయి. జూలిమా, శ్రీపతి అసిస్టెంట్. వీళ్ళ పని పెద్దపెద్ద వాళ్ళని బ్లాక్ మెయిల్ చేసి డబ్బు గుంజటం, స్మగ్లింగు చేయటం. శ్రీపతి పట్టుపడటంతో కథంతా బైటికొచ్చింది.

శ్రీపతి మారు పేరు నాథ్. నీవు చెప్పిన గుర్తులవల్ల జూలిమాని హత్యచేసిన వాళ్ళను పట్టుకున్నాం. వాళ్ళు పాత నేరస్తులు. ఓ లక్షాధికారిని బ్లాక్ మెయిల్ చేసింది జూలిమా. అది తెలిసి జూలిమాని తుదముట్టించటానికి పాత నేరస్తులకి బాగా డబ్బుపెట్టి, అతను జూలిమాని హత్యచేయించాడు. ఆ లక్షాధికారే మాకు ఫోన్ చేశాడు జూలిమా హత్యచేయబడినట్లు.

జూలిమా తీసిన ఫోటోలు, రికార్డ్ చేసిన మాటలవల్ల, ఎందరో దేశద్రోహులు, హంతకులు బైటపడ్డారు. శ్రీపతి, ఆ హంతకులు, అందరూ తమ తమ నేరం ఒప్పుకున్నారు. అడుగడుగునా ఆపద ఎదుర్కొంటూ దేశానికి కెంతో సాయంచేశావు," అన్నాడు ఇన్‌స్పెక్టర్ విజయ్.

"నాకిప్పుడెంతో తృప్తిగా ఉంది," అంది అరుణ.

"మీ పోలీసులు శ్రమపడకుండా, అరుణ ఇంత సాయం

చేసింది కదా! మీరిచ్చే ప్రతిఫలం ఏమిటిరా విజయ్?"
బిందు అడిగింది.

"ప్రభుత్వం యాభై వేలరూపాయలు బహుమతి ఇస్తుంది. కారణం ఇప్పుడు పట్టుపడిన వారిలో ఒకడి ఆచోకీ తెలియక బహుమతి ప్రకటించారు. అరుణకి యాభై వేలు అందుతాయి."

"అరుణా! నీవు ఆపదలు తప్పిపోయాయి. ఇహాపై నీవు అంతా అదృష్టమే కలిసొస్తుంది," అంది బిందు.

"మొదటి అదృష్టం, మీరు నన్నభిమానించటం!" అంది అరుణ నవ్వుతూ.

-: ఐపోయింది :-